క్లుప్తంగా

టీటీడీ చైర్మన్ భూమననను కలిసిన డీటీవో



ఎమ్మెల్యే కరుణాకరరెడ్డిని సత్కరిస్తున్న డీటీవో ఆదినారాయణ

తిరుపతి మంగళం: టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిని గురువారం పద్మావతిపురంలోని ఆయన నివాసంలో జిల్లా రవాణా శాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఆదినారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే కరుణాకరరెడ్డికి దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. జిల్లాలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, తిరుపతిలో నిర్వహించే వారోత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొనాలని ఎమ్మెల్యే కరుణాకరరెడ్డిని డీటీవో ఆదినారాయణ, రాష్ట్ర రవాణా సభ్యులు ఎం.సునీల్‌చక్రవర్తి, ఎంవీఐ సుబ్రమణ్యం ఆహ్వానించారు.

టీటీడీ చీఫ్ పీఆర్ఓకు సన్మానం



టీటీడీ సీపీఆర్ఓ రవిని సన్మానిస్తున్న అంబేద్కర్ భవన్ కమిటీ నాయకులు, సభ్యులు

తిరుపతి(అలిపిరి): టీటీడీ పీఆర్ఓగా పనిచేస్తున్న డాక్టర్ రవికి చీఫ్ పీఆర్ఓగా పదోన్నతి లభించడంతో చెల్లప్ప మేస్త్రీ అంబేద్కర్ భవన్ కమిటీ, నాయకులు గురువారం ఆయన్ను తన కార్యాలయంలో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అంబేద్కర్ భవన్ కమిటీ చైర్మన్ పరమశివం, సెక్రటరీ నాగేశ్వరరావు, అంబేద్కర్ భవన్ సబ్ కమిటీ కె.రాధాకృష్ణ, సురేష్, చెన్నకేశవులు, రామమూర్తి, రాజేష్, శరణ్, ద్వారకా, డి.రఘురామ్, పద్మనాభం, రమేష్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా



దామలచెరువు కబడ్డీ జట్టును అభినందిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చంద్రగిరి: ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో నియోజకవర్గ స్థాయి పోటీలను నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్ పోటీలను నాకౌట్ పద్ధతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ పోటీలో విజేతలుగా పాకాల మండలం దామలచెరువు సచివాలయం-1 జట్టు నిలిచింది. వాలీబాల్ విజేతగా చంద్రగిరి మండలం నరసింగాపురం జట్టు, ఖోఖో విజేతగా తిరుపతి అర్బన్ మండలం మంగళం-2 సచివాలయం జట్టు, క్రికెట్ విజేతగా పాకాల మండలం ఇరంగారిపల్లి సచివాలయం జట్లు నిలిచాయి. ఎంపీడీఓ బాలాజీ నాయక్, ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి విజేతలను అభినందించారు. ఇదే పీడీ అసోసియేషన్ కార్యదర్శి బొందు సుబ్రమణ్యం రెడ్డి, హాకీ కోచ్ మాలతి, పీడీలు మదన్‌మోహన్, పూర్ణ, ప్రభాకర్, జ్యోతి, భార్గవి,భాను, గణపతి పాల్గొన్నారు.

ప్రాణాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

తిరుపతి తుడా: ప్రాణాయామంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వీ కుమార్ అన్నారు. వేదం, అనుబంధ సాహిత్యంతో ఊహించని విధంగా ప్రాణం ప్రాముఖ్యత అనే అంశంపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వేదాలతో వైద్య రంగం ముడిపడి ఉందన్నారు. నేటి ఆధునిక వైద్యానికి వేద సారాన్ని జోడిస్తే రోగులకు మరింత మెరుగైన వైద్యాన్ని సంప్రదాయ పద్ధతిలో అందించవచ్చు అన్నారు. డాక్టర్ ఎ.వెంకట రాధేశ్యాం, వైద్యాధికారులు డాక్టర్ రామ్, డాక్టర్ అపర్ణ ఆర్.బిట్ల, డాక్టర్ రాజ్యలక్ష్మి, డాక్టర్ మాధవి, డాక్టర్ కామేశ్వరి పాల్గొన్నారు.

ఘనంగా శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



శ్రీధర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న సర్పంచ్ రామచంద్రారెడ్డి

తిరుచానూరు(చంద్రగిరి): యోగిమల్లవరం పరమేశ్వరస్వామి ఆలయ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుచానూరు సర్పంచ్ కె.రామచంద్రారెడ్డి ఆయన కార్యాలయంలో సత్కరించి, స్వీట్లు పంచిపెట్టారు. అదే విధంగా శ్రీధర్‌రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున వేడుకలను చేపట్టారు. ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, ఆర్ఆర్ యూత్, సీఎస్ఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



గజమాలతో శ్రీధర్‌రెడ్డికి సత్కారం

మహిళా సంక్షేమం, అభ్యున్నతే జగనన్న లక్ష్యం

- నాలుగో విడత వైఎస్సార్ ఆసరా ద్వారా రూ.7.55 కోట్లు పంపిణీ
- జగనన్న పాలనలోనే పేదల జీవితాల్లో వెలుగులు
- చంద్రబాబు పాలనంతా పేదల జీవితాల్లో చీకటే



ఆసరా చెక్కును మహిళలకు అందజేస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడిగా 3648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చి మాట ఇస్తే తప్పడు అన్న ఖ్యాతిని సంపాదించుకున్న ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి పేర్కొన్నారు. తిరుపతి జీవకోన రాజీవ్‌గాంధీకాలనీలో గురువారం నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్, 2024 ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి పాల్గొని రూ.7.55కోట్లు వైఎస్ఆర్ ఆసరా చెక్కును డ్వాక్రా సంఘాల మహిళలకు అందజేశారు. అనంతరం మహిళలంతా ఎంతో ఆనందంగా కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మహిళల సంక్షేమం కోసం ఇంత చేస్తున్న జగనన్న చిత్రపటానికి మహిళలంతా పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాలుగన్నరేళ్లలో అందించిన సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. మహిళా సంక్షేమం, అభ్యున్నతే లక్ష్యంగా వైఎస్సార్ ఆసరా, జగనన్న చేదోడు, అమ్మ ఒడి, విద్యాదీవెన వంటి అనేక సంక్షేమ పథకాలతో మహిళలు, పేదలు ఎంతో సుభిక్షంగా జీవిస్తున్నారన్నారు. 14ఏళ్ల చంద్రబాబు పాలనలో ప్రజలకు హామీలు ఇవ్వడమే తప్ప వాటిని అమలు చేసిన దాఖలాలే లేవన్నారు. మేయర్ శిరీష మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నదేనన్నారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా మహిళలు ఎదిగినప్పుడే దేశం, రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతున్న ఆలోచనతో మహిళా సంక్షేమం కోసం జగనన్న అందించిన సంక్షేమం పథకాలు అన్నీఇన్ని కావన్నారు. తిరుపతిని ఎన్నడూ లేనంతగా అభివృద్ధి చేసిన తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, తలారి రాజేంద్ర, కార్పొరేటర్లు కోటేశ్వరమ్మ, దూదికుమారి, నారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ సురేంద్రరెడ్డి, జేసీఎస్ అధ్యక్షులు బాలిశెట్టి కిషోర్, పార్టీ నాయకులు రెడ్డప్పరెడ్డి, కోటి, రమణ, మురళి, తాళ్లూరి ప్రసాద్, నాధముని, యోగాంజనేయరెడ్డి, మెప్మాపీడీ రాధమ్మ పాల్గొన్నారు.



వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి హాజరైన డ్వాక్రా మహిళలు

సంక్షేమ సారథికే పట్టం



షికారీ కాలనీలో కార్మికురాలికి సంక్షేమ జాబితాను వివరిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

- గడప గడపకు మన ప్రభుత్వంలో అభివృద్ధిపై ప్రజల ఆనందం
- అడుగడుగునా హారతులతో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి అపూర్వ స్వాగతం

చంద్రగిరి: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన వారంతా సంక్షేమ సారథికే మరోసారి పట్టం కడతామంటూ బహిరంగంగా స్పష్టం చేస్తున్నారు. జగనన్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి పనులపై గడప గడపలో ఆనందం వెల్లివిరిసింది.. కరోనా సమయంలో చెవిరెడ్డి చేసిన మేలు జీవితాంతం గుర్తు పెట్టుకుని ఆయన బిడ్డను ఎమ్మెల్యేగా నిండు మనస్సుతో ఆశీర్వదిస్తున్నామంటూ పలువురు మహిళలు వెల్లడించారు. చంద్రగిరి మండలం రెడ్డివారిపల్లి పంచాయతీ పరిధిలోని ఎగువరెడ్డివారిపల్లి, శ్రీలక్ష్మీ నగర్, దిగువరెడ్డివారిపల్లి, షికారీ కాలనీ, జగనన్న కాలనీలలో సర్పంచ్ రేవతి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డితో కలసి ఎమ్మెల్యే చెవిరెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి గురువారం నిర్వహించారు. ముందుగా ఎగువరెడ్డివారిపల్లి గ్రామంలోని గ్రామ దేవతలకు పూజ చేసిన తరువాత ప్రతి ఇంటికీ వెళ్లి లబ్ధిదారుల సంక్షేమ పథకాల జాబితాను అందించారు. ఆ తర్వాత గ్రామంలో చేసిన ప్రగతి పనులను వివరిస్తూ ఇంకా ఏదైనా చేయాల్సిన పనులు ఉంటే వాటిని పుస్తకంలో రాసుకుని సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్నారు. చంద్రగిరి ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, ఎంపీడీవో బాలాజీ నాయక్‌తోపాటు పలువురు ప్రభుత్వ అధికారులు కూడా ఆ కార్యక్రమంలో పాల్గొని చిన్నపాటి సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపించారు.

అన్నయ్యను గెలిపించండి..

ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గడచిన ఐదేళ్లలో చేసిన ప్రగతి పనులు యథావిధిగా కొనసాగాలంటే తన అన్నయ్య చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి గ్రామస్తులకు విన్నవించారు. జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతోపాటు ప్రగతి పనులను గుర్తు చేసుకుని ప్రతి ఒక్కరు మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని అభ్యర్థించారు. మాజీ ఎంపీపీ కొత్తపాటి వేణుగోపాల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఔరంగజేబు, ఉప సర్పంచ్ బాల సుబ్రమణ్యం, ఎంపీటీసీ మాధవ రెడ్డి, నాయకులు శిరీష్, కేశవులు, సుబ్రమణ్యం రెడ్డి, దశరథరామిరెడ్డి, బాషా, మోహన్ రెడ్డి, మస్తాన్, ఆర్ఎస్ మస్తాన్, పసల నాగరాజు, సిద్ధిక్ బాషా, కొత్తపాటి హరి, గురుమూర్తి యాదవ్, మునిరాజ, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాలు ప్రారంభం



గో పూజ చేస్తున్న తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి

రామచంద్రాపురం: అధునాతన హంగులతో మండలంలోని గంగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో రూపుదిద్దుకున్న ప్రభుత్వ భవనాల సముదాయం స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం గంగిరెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, మహిళా స్వయం సహాయక సంఘం భవనం, సచివాలయ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 40లక్షలతో గ్రామ సచివాలయం, రూ. 23.94 లక్షలతో రైతుభరోసా కేంద్రం, రూ. 14 లక్షలతో మహిళా స్వయం సహాయక సంఘం భవనం, రూ. 21.80 వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, రూ.10 లక్షలతో అంగన్‌వాడీ కేంద్రం, రూ. 2.50 లక్షలతో ఆర్వో ప్లాంట్, రూ.2 లక్షలతో యోగా జ్ఞాన మందిరం నిర్మాణాలు జరిగినట్లు తెలిపారు.

తిరుపతికి సేవ చేసే భాగ్యం కల్పించండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి, డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి కల్చరల్: రానున్న సాధారణ శాసనసభ ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిని గెలిపించి తిరుపతికి మరింత సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని అభ్యర్థిస్తూ వైఎస్ఆర్ సీపీ తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త, డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బాలాజీ కాలనీలో గురువారం రిటైర్డ్ ఎంప్లాయిస్, సీనియర్ సిటిజన్స్‌తో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన పాల్గొన్నారు. నగరంలో నిర్మించిన మాస్టర్ ప్లాన్ రోడ్లు, ఫ్రీలెఫ్ట్ రోడ్లు, ఇంటర్నల్ సీసీ రోడ్లు కారణంగా ఒక్కసారిగా పారిశ్రామిక వేత్తల చూపు తిరుపతిపై మళ్లిందన్నారు. రానున్న రోజుల్లో తిరుపతికి ఐటీ ఇండస్ట్రీ తీసుకొచ్చేలా అడుగులు వేస్తున్నామని తెలిపారు. నగరంలో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా వీధి వీధిలో పెద్ద ఎత్తున సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఇందులో కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, స్టాండింగ్ కమిటీ సభ్యుడు నరసింహాచారి, వార్డు అధ్యక్షుడు రఘురామిరెడ్డి, రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

ఖ్వాజీల గడువు పెంపుపై సీఎం జగన్‌కు కృతజ్ఞతలు



గిడ్డంగి వీధిలో థ్యాంక్యూ సీఎం సార్ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ప్రభుత్వ ఖ్వాజీలు

తిరుపతి కల్చరల్: మూడేళ్లు గడువు ఉన్న ప్రభుత్వ ఖ్వాజీలను పదేళ్ల పాటు కొనసాగే విధంగా జీవో జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రభుత్వ ఖ్వాజీ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రీ కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు గిడ్డంగి వీధిలో థ్యాంక్యూ సీఎం సార్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ గురువారం ప్రభుత్వ ఖ్వాజీలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఖ్వాజీల గడువు పెంచడం అభినందనీయమన్నారు. సయ్యద్ జమురుల్లా, కమలి షస్తక్, మోహిద్దీన్, షేక్ మహ్మద్ రఫీ, షేక్ అబ్దుల్ లతీఫ్, నాయేముల్లా పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి మంగళ హారతులు పడుతున్న మహిళలు

- అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాలన
- తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- ఆర్సీపురం, తిరుచానూరులో ఘనంగా వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ

రామచంద్రాపురం: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో 4వ విడత వైఎస్ఆర్ ఆసరా పథకం కింద 849 స్వయం సహాయక సంఘ గ్రూపుల మహిళలకు రూ.7.65 కోట్ల మెగా చెక్కును ఆవిష్కరించి, మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులతో తుడా చైర్మన్‌కు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఏడాది క్రమం తప్పకుండా డ్వాక్రా సంఘ మహిళలకు వైఎస్ఆర్ ఆసరా చెక్కులను అందిస్తున్నట్లు తెలిపారు. సీఎం మహిళా పక్షపాతి అని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ఏ సంక్షేమ పథకమైనా మహిళల పేరుతోనే మంజూరు అవుతున్నట్లు పేర్కొన్నారు. రూ.117 కోట్లతో మండలంలో అభివృద్ధి పనులు జరిగినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల్లాగా ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా ప్రజల ఖాతాల్లో సంక్షేమ పథకాల నిధులు జమ చేస్తున్నట్లు వెల్లడించారు.

ప్రజలే కుటుంబం

ప్రజలే తమ కుటుంబంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి భావించారని, రాయలచెరువు తెగిపోతుందని భయపడుతున్న సమయంలో అక్కడే వారం రోజులపాటు ఉండి ప్రజలందరికీ మనోధైర్యాన్ని అందించారన్నారు. ముంపు గ్రామాల ప్రజలకు నిత్యావసర సరుకులను అందించి ఆదుకున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ పండుగల సమయంలో కానుకలు, విపత్కర సమయంలో ఆదుకున్న పరిస్థితులను గుర్తుచేశారు. 2024 ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా వైఎస్ ఆర్ సీపీ జెండా ఆవిష్కరణ అత్యంత వేడుకగా నిర్వహించి, మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు రుచికరమైన భోజనం అందించారు. ఎంపీపీ బ్రహ్మనందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీరాణి భానుకుమార్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, తహశీల్దార్ చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మలకు 'ఆసరా'

తిరుచానూరు(చంద్రగిరి): ప్రజాసంక్షేమ పాలన అందిస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మనమంతా రుణ పడిపోయామని తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. గురువారం తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా 4వ విడత సంబరాలు అట్టహాసంగా జరిగాయి. ఇసుకేసినా రాలనంత జనంతో మైదానం జనసంద్రమైంది. తిరుపతి రూరల్ మండలంలోని 2,061 మహిళా సంఘాల సభ్యులు విశేష సంఖ్యలో తరలివచ్చారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మోహిత్ రెడ్డి మాట్లాడుతూ శ్రీపద్మావతి అమ్మవారి పాదాల చెంత ఈ సభ నిర్వహించడం ఆనందంగా ఉందని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన 4వ విడత వైఎస్సార్ ఆసరా రూ.24.09 కోట్ల నిధుల చెక్కును మహిళా సంఘ సభ్యులకు అందజేశారు.

దామినేడులో...

తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీ పరిధిలోని దామినేడులో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

భక్తులను భగవంతుడితో సమానంగా చూడాలి

తిరుపతి(అలిపిరి): తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులను భగవంతుడితో సమానంగా చూడాలని, వారితో గౌరవ మర్యాదలతో వ్యవహరించి మెరుగైన సేవలు అందించాలని శ్రీలక్ష్మీ శ్రీనివాస మ్యాన్ పవర్ కార్పొరేషన్(ఎస్ఎల్ఎస్ఎంపీసీ) సీఈవో శేషశైలేంద్ర కోరారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని టీటీడీ, స్విమ్స్‌లోని వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలందించిన 137 మంది సిబ్బందికి గురువారం తిరుపతిలోని శ్వేత భవనంలో ప్రశంసాపత్రాలు అందజేశారు. టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ టి.రవి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, టీటీడీ ఏపీఆర్వో కుమారి పి.నీలిమ, కార్పొరేషన్ డెప్యూటీ జనరల్ మేనేజర్ మణెమ్మ, స్విమ్స్ జీఎం బాబు, సూపరింటెండెంట్ జ్యోతి, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందిస్తున్న సీఈవో శేషశైలేంద్ర, సీపీఆర్వో రవి

మా గ్రామాలకు దారి చూపండి...

- ఎన్‌హెచ్ఏపై ప్రజల మండిపాటు
- ఎమ్మెల్యే చెవిరెడ్డి చొరవతో వెనుదిరిగిన ప్రజలు

భాకరాపేట: జాతీయ రహదారి నిర్మాణంతో గ్రామాలకు రహదారి మార్గం లేకుండా చేయడంపై ప్రజలు పనులను అడ్డుకున్నారు. గురువారం చిన్నగొట్టిగల్లు సమీపంలోని 65+400 వద్ద తిప్పిరెడ్డిగారిపల్లె పంచాయతీ, జంగావాండ్లపల్లె పంచాయతీ గ్రామాలతోపాటు పులిచెర్ల మండలం రామిరెడ్డిగారిపల్లె పంచాయతీలకు ఈ రహదారి నుంచే వెళ్లాల్సి ఉంది. రోడ్డు పనులు ప్రారంభం నుండి రహదారి మార్గం గురించి గ్రామాల ప్రజలు అడుగుతుంటే అండర్ బ్రిడ్జి నిర్మిస్తామని చెబుతూ వచ్చారు. ఇప్పుడు దారే లేదని చెప్పడంపై గ్రామాల ప్రజలు రోడ్డు పనులను అడ్డుకున్నారు. దీంతో మెగా కంపెనీకి చెందిన అధికారులు వచ్చి ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళతామని చెప్పారు. అయినా గ్రామాల నుండి వచ్చిన ప్రజలు వారి మాటలను తిరస్కరించారు. జంగావాండ్లపల్లె సర్పంచ్ సింహాల విమలమోహన్, తిప్పిరెడ్డిగారిపల్లె నాయకులు రఘునాథరెడ్డి, చెంగల్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, సదాశివరెడ్డి కలసి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన జిల్లా కలెక్టర్, ఎన్‌హెచ్ఏ పీడీ దృష్టికి తీసుకెళ్లి అండర్ పాస్ లేదా జంక్షన్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఫోన్‌లో చెప్పడంతో ప్రజలు వెనుదిరిగారు.



చిన్నగొట్టిగల్లు సమీపంలో రహదారి పనులను అడ్డుకున్న ప్రజలు

ప్రజా సంక్షేమమే పరమావధి

- 99 శాతం హామీలు నెరవేర్చిన ఏకైక నాయకుడు జగనన్న
- ఎన్నడూ లేనంతగా రూ.1700 కోట్లతో తిరుపతి నగరాభివృద్ధి
- 26వేల మంది సొంతింటి కల సాకారం
- జగనన్నను తిరిగి గెలిపించుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలు
- ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



35వ డివిజన్‌లో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు. ఎలాగైనా అధికారంలోకి రావాలన్న దురుద్దేశంతో ఎన్నికల సమయంలో వందల హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చాక ఆ హామీలను తుంగలో తొక్కేసే చంద్రబాబులాంటి నాయకుడిని గతంలో చూశామని తెలిపారు. పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు చేసిన హామీల్లో 99శాతం అమలు చేసిన ఏకైక నాయకుడు, మగాడు జగనన్న అని సగర్వంగా తెలిపారు. తిరుపతి 35, 44, 17, 42వ డివిజన్లలో గురువారం 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ముందుగా ఆయా సచివాలయాల వద్ద జగనన్న అందించిన సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జగనన్నకే తామంతా మద్దతుగా ఉంటామని ప్రజలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలోనే ఎవ్వరికీ సాధ్యం కాని విధంగా సంక్షేమ పథకాలను అందించిన గొప్ప నాయకుడు జగనన్న అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తున్నారని కొనియాడారు. చంద్రబాబు హామీలు గుప్పిస్తారే తప్ప వాటిని అమలు చేసిన పాపానపోలేదన్నారు. చంద్రబాబుకు ఓట్లు వేస్తే మరోసారి మోసపోతారని హెచ్చరించారు.

రూ.1700 కోట్లతో తిరుపతి అభివృద్ధి

తిరుపతి రాజకీయ చరిత్రలోనే ఎన్నడూ లేనంతగా రూ.1700కోట్లతో నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దగలిగామంటే అది జగనన్న సహకారం వల్లేనన్నారు. తిరుపతిలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న 26వేల మంది పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత జగనన్నదేనన్నారు. తిరుపతి నగరంలో 18 మాస్టర్‌ప్లాన్ రోడ్లు, ఫ్రీలెఫ్ట్ రోడ్లను తీసుకొచ్చి రోడ్లను స్వర్గధామంగా మార్చామన్నారు. చంద్రబాబు పాలన లో 22ఏను తీసుకొచ్చి పేదల జీవితాలను చీకటిమయం చేశారని మండిపడ్డారు. జగనన్న 22ఏను రద్దు చేసి వేల కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. పవన్‌కల్యాణ్‌తో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు అధికారంలోకి వస్తే పేదలను నట్టేట ముంచేస్తాడని హెచ్చరించారు. పార్టీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, కార్పొరేటర్లు దూదికుమారి, రత్నకుమారి, నారాయణ, టౌన్‌బ్యాంక్ డైరెక్టర్లు పోలిరెడ్డి నాగిరెడ్డి, కడపగుంట అమరనాథ్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు పడమటి కుమార్, మద్దాలి శేఖర్, పార్టీ నాయకులు దినేష్ రాయల్, చందు రాయల్, నాదముని, దూది శివకుమార్, యోగాంజనేయరెడ్డి, అశోక్‌రెడ్డి, తాళ్లూరి ప్రసాద్, కొండ మునిరెడ్డి పాల్గొన్నారు.

చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించండి



యల్లమందలో చెవిరెడ్డి మంజుల ప్రచారం

భాకరాపేట: చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని చెవిరెడ్డి మంజుల కోరారు. గురువారం ఎర్రావారిపాళెం మండలంలో పల్లెబాట నిర్వహించారు. ఎంపీపీ రెడ్డెమ్మ, జడ్పీటీసీ కరుణాకర్‌రెడ్డి, చెంగల్‌రెడ్డి, నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.